




# హ్యాట్రిక్ తర్వాత మరోసారి

కిరాక్ కాంబినేషన్ ఇది!

మాస్ మహారాజా రవితేజ, మాస్ మేకర్ గోపీచంద్ మలినేని నాలుగవ సారి కలసి చేస్తున్న మూవీని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ మేకర్స్ నిర్మించనుంది. ఈ సినిమాలో రవితేజ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించనున్నారు. రవితేజ,సెల్వరాఘవన్, ఇంధూజ రవిచంద్రన్, ఇతర టీమ్ సభ్యులు, పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఈరోజు గ్రాండ్ గా ప్రారంభమైంది. స్క్రిప్ట్‌ని అల్లు అరవింద్ మేకర్స్‌కి అందజేశారు. ముహూర్తం షాట్‌కు అన్మోల్ శర్మ కెమెరా స్విచాన్ చేయగా, వివి వినాయక్ క్లాప్ ఇచ్చారు. తొలి షాట్‌కి కె రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు.

## విక్రమ్ తంగలాన్
# రిలీజ్ డేట్ ఫిక్స్




కోలీవుడ్ స్టార్ నటుడు విక్రమ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ పా రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ డ్రామా తంగలాన్. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ఇప్పటికే ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా రిలీజ్ కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ డేట్ పై మేకర్స్ నేడు అధికారిక ప్రకటన చేయడం జరిగింది. ఈ చిత్రం కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా రూపొందించబడింది. మాళవిక మోహనన్ ఇందులో కథానాయిక గా నటిస్తుంది. నీలం ప్రొడక్షన్స్, స్టూడియో గ్రీన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో పార్వతి తిరువోతు, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు.



AMALA PAUL

# బోయ్ ఫ్రెండ్ రెండో పెళ్లి

అందాల భామ అమలాపాల్ మళ్లీ ప్రేమలో పడింది. తన స్నేహితుడు జగత్ దేశాయ్ తో ప్రేమలో ఉన్న ఆమె జగత్ పెళ్లి ప్రపోజల్ కు ఓకే చెప్పింది. దీనికి సంబంధించిన వీడియోను జగత్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. ఈరోజు అమలాపాల్ పుట్టినరోజు. ఈ సందర్భంగా వీడియోను అందరితో పంచుకున్నాడు. దీనికి వెడ్డింగ్ బెల్స్ అనే హ్యాష్ ట్యాగ్ ను జత చేశాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మలయాళ భామ అమలాపాల్ తెలుగులో పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు దగ్గరయింది. కెరీర్ టాప్ గేర్ లో దూసుకుపోతున్న సమయంలో తమిళ దర్శకుడు విజయ్ ని వివాహం చేసుకుంది. అయితే, ఆ బంధం ఎక్కువ కాలం నిలవలేదు. 2017లో ఇద్దరూ విడిపోయారు. ఆ తర్వాత తన స్నేహితుడు జగత్ ప్రేమలో పడింది. తాజాగా అతడితో పెళ్లికి ఓకే చెప్పింది. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు.. ఇద్దరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# నేను బికిని వేసుకుంటే మీకేంటీ

## సుబ్రహ్మణ్య స్వామికి కంగనా కౌంటర్

ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమానికి బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ముఖ్య అతిథిగా హాజరయింది. రావణ దహనం చేసిన తొలి మహిళగా కంగన చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో ఓ నెటిజన్ గతంలో కంగన ధరించిన బికినీ ఫొటోను షేర్ చేసింది. మోదీ ప్రభుత్వాన్ని ఎంటర్టైన్ చేస్తున్న లేడీ అంటూ కామెంట్ చేసింది. ఈ ట్వీట్ పై బీజేపీ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి స్పందిస్తూ కంగనపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. కంగనను రావణ దహనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారంటే ఆమెకు ఎంత గౌరవం ఇస్తున్నారో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలపై కంగన ఫైర్ అయింది. తన స్విమ్ సూట్ ఫొటో గురించి ఇంత నీచంగా మాట్లాడారంటే... ఆయన స్వభావం ఏమిటో అర్థమవుతోందని అన్నారు.



RGV

# తలకోన హిట్ కొట్టాలి

అక్షర క్రియేషన్ పతాకంపై స్వప్న శ్రీధర్ రెడ్డి సమర్పణలో, నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్ రెడ్డి (చేవెళ్ల) నిర్మాతగా, అప్సరా రాణి ప్రధాన పాత్రలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'తలకోన' నవంబర్ రెండో వారంలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా సంచలన దర్శకుడు రామ్ గోపాల్‌వర్మ, నటుడు శివాజీరాజా ప్రముఖ నిర్మాత రామారావు విచ్చేసి పాటలు, ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ మూవీ హిట్ సాధించాలని ఆర్జీవీ ఆకాంక్షించారు..



# తడి అందాలతో పిచ్చెక్కిస్తున్న ప్రియా వారియర్!

కన్ను గీటీ కుర్రకారును తన వైపు తిప్పకున్న ప్రియా ప్రకాశ్ వారియర్ గురించి తెలిసిందే. బ్రో సినిమాలో మెరిసిన ఈ సుందరి ప్రస్తుతం మలయాళంలో పలు సినిమాలు చేస్తుంది. తాజాగా సోషల్ మీడియాకే హీట్ ఎక్కించే ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ప్రస్తుతం ఆ పిక్స్ వైరల్ అవుతున్నాయి.